విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
ఆదివారం 31, మార్చి 2024 4పేజీలు

మేకపాటి దంపతులతో బొల్లినేని భేటీ

ఉదయగిరి నియోజకవర్గంలోని పలు విషయాలపై చర్చ

విశాలాంధ్ర -నెల్లూరు: మర్రిపాడు మండల కేంద్రంలోని ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి స్వగృహం నందు ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని రామారావు మేకపాటి దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మరియు వారి సతీమణి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతి కుమారి బొల్లినేనికి ఆత్మీయ స్వాగతం పలికారు.

ప్రజాస్వామ్యానికి ఊపిరి ఓటు

విశాలాంధ్ర - కొండాపురం :: మనిషి జీవించడానికి ఆక్సిజన్ ఎంత అవసరమో ప్రజాస్వామ్య మనుగడకు ఓటు కూడా అంతే అవసరం. భూమిపై నివసిస్తున్న ఏ జీవి మనుగడకైనా ప్రాణవాయువు అత్యంత కీలకం. ఆక్సిజన్ అనేది ప్రాణవాయువుగా పిలవబడుతుంది. రసాయన శాస్త్ర పరిభాషలో ఆక్సిజన్‌ను ఓటు అని పిలుస్తారు. అంటే ఓటు జీవరాశులు జీవించడానికి తప్పనిసరి. అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం ఓటు.అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మన దేశంలో 90 కోట్లకు పైగా అర్హత కలిగిన ఓటర్లు ఉన్నారు. అర్హత కలిగిన ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించు కున్నప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది.ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలి. మనం పీల్చే ప్రాణవాయువు కలుషితమైతే మన శరీరంలోని అవయవాలు దెబ్బతింటాయి. అలాగే ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనకపోయినా, ప్రలోభాలకు లొంగి ఓటును దుర్వినియోగం చేసినా శాసన వ్యవస్థ దెబ్బతింటుంది. ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనడం ప్రతి ఓటరు బాధ్యతగా గుర్తుంచుకోవాలి.

రైతుల ధాన్యం కొనుగోలు విషయంపై

అధికారులను తప్పు దోవ పట్టిస్తున్న వ్యవసాయ శాఖ అధికారి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రైతుల ధాన్యం కొనుగోళ్లపై వ్యవసాయ శాఖ జిల్లా ఉన్నతాధి కారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షాన్వాస్, గంగపట్నం రమణయ్యలు విమర్శించారు . శనివారం నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఇప్పటికే దాదాపుగా 50 నుంచి 60 శాతం రైతులు వారి కోత కోసి పొలాల్లో రాశులుగా పోసుకొని ఉన్నారు అయితే వాటిని అమ్ముకునేందుకు వారికి స్వేచ్ఛ ఉన్న జిల్లాలోని కొందరు మిల్లర్లు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి అధిక ధరకు కొనుక్కుంటున్నటువంటి వ్యాపారస్తులను అడ్డుకోవడమే కాక వారిని బెదిరించడంతో వారు రైతులకు వద్దకు వచ్చి కొనుగోలు చేయడం మానేశారు దీనితో 25 వేల రూపాయలు పుట్టి ధర నేడు 17000 18000 కు పడిపోయింది. అయితే ఈ విషయంపై రైతు సంఘం జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ విలవించి రైతులకు న్యాయం చేయాలని మిల్లర్ల నుంచి వ్యాపారస్తులకు తగిన రక్షణ కల్పించిన రైతులకు న్యాయం జరుగుతుంది అని త్వరగా దానిపైన స్పందించిన జిల్లా అధికారులు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు అయితే జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మార్కెటింగ్ అధికారులతో ఈనెల28వ తేదీ సమావేశం నిర్వహించి అధిక జిల్లా ఉన్నతాధికారులను తప్పుడుదోవ

2

ప్రజాగళం విజయవంతం

- కావలి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కావలి నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ - జనసేన - బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని కావలి టిడిపి - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున విచ్చేసి తెలుగుదేశం పార్టీ పై విశేష అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించబోతుందన్నారు. నియోజకవర్గంలో ప్రజల ఆదరణ చూస్తుంటే తెలుగుదేశం విజయం కూడా ఖాయమని అర్థమైందన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఏపీ ప్రజలు చాలా కష్టాలు పడ్డారని, వ్యవస్థలో మార్పు, విధానాల్లో మార్పును ఏపీ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మన యువత భవితకు కావాల్సిన నమ్మకం, భరోసాని ఈ జగన్ రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పులు పాలు చేశాడని, ఒకటో తారీఖు నాటికి ఎవరికీ జీతాలు అందడం లేదన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు అందుతాయన్నారు. పింఛనుదారులకు ప్రతినెలా నెల ఒకటో తారీఖు నాటికి పెన్షన్ అందుతుందన్నారు. టీడీపీ, బీజేపీ, జేఎస్పీ చేతులు కలిపింది వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, దివాళా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలనే లక్ష్యంతో మూడు పార్టీలు జత కట్టాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ఇప్పటి వరకు ఏడు సార్లు కరెంట్ చార్జీలు పెంచారని, మన కూటమి అధికారంలోకి రాగానే కరెంటు చార్జీల పెంపు ఉండదని హామీ ఇస్తున్నామన్నారు. పేదవాడి కడుపు నింపే అన్నా క్యాంటీన్లు అధికారంలోకి వచ్చిన తరువాత తెరుస్తామన్నారు. మహిళలకు కలలకు రెక్కలు పథకం కింద వడ్డీలేని రుణాలు అందజేసి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికులకు అండగా నిలిచి వారికి న్యాయం చేస్తామన్నారు. వైఎస్ఆర్సీపీకి వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళమని దానిని కావలి పట్టణంలో దిగ్విజయం చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

వైయస్సార్ కాంగ్రెస్ ను ఆశీర్వదించండి: మంత్రి కాకాని

విశాలాంధ్ర -మనుబోలు: 2024 ఎన్నికల్లో మళ్ళీ వైకాపా ని గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించి మళ్లీ పట్టం కట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మనుబోలు లోని జట్ల కొండూరు చెర్లోపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. జట్ల కొండూరు పంచాయతీలోని గోవిందరాజుపురం, కుడితిపల్లి ,అదేవిధంగా బండేపల్లి గ్రామాల్లో ఆయన జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. జట్ల కొండూరులో ఆవుల తులసిరాం ఆధ్వర్యంలో, గోవిందరాజపురంలో వైయస్సార్ జిల్లా సేవాదళ్ సెక్రెటరీ గుంజి రమేష్ ఆధ్వర్యంలో బాణాసంచా శాలువా బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం పాలనలో రైతులు నిరుద్యోగులు ప్రజలు చంద్రబాబు మాటలు విని మోసపోయారని విమర్శించారు. రైతులకు రుణమాఫీ మహిళలకు రుణమాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు. 2014లో మూడు పార్టీలు ఉమ్మడిగా పోటీ చేసి 67 హామీ ఇచ్చి ఆరు హామీలు కూడా నెరవేర్చలేదని విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గం తిరుపతి జిల్లాలో వెళ్లాల్సి వస్తే తాను జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి నెల్లూరు జిల్లాలోనే ఉండే విధంగా చర్యలు చేపట్టామని ప్రజలు గుర్తించాలని కోరారు. కరోనా కష్టకాలంలో సోమిరెడ్డి హైదరాబాద్ బెంగళూరులో దాక్కున్నారని విమర్శించారు. ఎన్నికలవేళ పగటి వేషగాళ్ళు వస్తున్నారని ప్రజలు కు ఎవరైతే అండగా నిలిచారో వారికి ఓటు వేయాలని కోరారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం చేరిందని తెలిపారు. జట్ల కొండూరు పంచాయతీలో తన హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు రాష్ట్రంలో చంద్రబాబును సర్వేపల్లి లో సోమిరెడ్డిని ప్రజలు నమ్మరని ధ్వజమెత్తారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మూడోసారి భారీ మెజార్టీతో గెలవబోతున్నామని తెలిపారు .అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి రాష్ట్రంలో ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ ,మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ఎడం మల్లికార్జున్ రెడ్డి ముంగర రవీందర్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, చాంన్ బాషా, సుధీర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కోటేశ్వరరావు, నవకోటి, ఏడుకొండలు, రవీంద్ర, కొండూరు రామచంద్ర రెడ్డి, జనార్దన్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పేదల అభ్యున్నతి వైఎస్సార్సీపీతోనే : మేకపాటి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం చేజర్ల మండలం గొల్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మేకపాటి ప్రజలతో మమేకమై ప్రచారం నిర్వహిస్తూ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్ర సుభిక్షంగా ఉందని అన్నారు. మన ప్రభుత్వ పాలనలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలకు అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూనే రానున్న రోజుల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కారానికి తీసుకొనున్న చర్యల గురించి వివరించనున్నట్లు తెలిపారు. ఐదు దశాబ్దాలుగా అసైన్ మెంట్ భూములు అనుభవిస్తూ వారికి స్వంతమని చెప్పుకునే హక్కు లేకుండాపోయిందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 20 సంవత్సరాల అసైన్ మెంట్ భూమి హక్కు కలిగిన వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ చర్యలు తీసుకున్నారని అన్నారు. అంతేకాక సెంటు భూమి లేని పేదలను గుర్తించి వారికి భూమిని అందచేసే విధంగా పథకాలను రూపొందిస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వాల కాలంలో ఇంతటి అభివృద్ధిని ఎప్పుడూ చూడలేదని, ఒక్క గొల్లపల్లి గ్రామాభివృద్ధికి రూ.5.39 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.12.5లక్షలను అభివృద్ధి పనుల కోసం అందచేశామని వివరించారు. చుక్కల భూములు, అసైన్ మెంట్ ఫ్రీ హెూల్డింద 58మంది

2

అధికారులను తప్పు దోవ పట్టిస్తున్న

(మొదటి పేజి తరువాయి) కాక రైసు మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణం జిల్లా ఉన్నతాధికారులు స్పందిస్తూ ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారస్తులు వచ్చి జిల్లాలోని రైతులకు వద్ద రాశులుగా ఉన్నటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘ నాయకులు రైతులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి వైఎస్సార్సీపీతోనే : మేకపాటి

(మొదటి పేజి తరువాయి) రైతుల సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. రానున్న కాలంలో ఈ గ్రామంలో కమ్యూనిటిహాల్ నిర్మాణం చేపడుతామని అందరికి హామి ఇస్తున్నామని, అదే విధంగా మండలంలో ప్రతి పది పంచాయతీలకు ఒక నూతన కళ్యాణ మండపాన్ని నిర్మాణం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గొల్లపల్లి గ్రామంలో మిగిలి ఉన్న సిమెంటు రోడ్లు, గ్రావెల్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు.అరంధతీయవాడ,ఎస్టీ కాలనీ వాసుల కోరిన మేరకు శ్మశాన నిర్మాణంతో పాటు పడమటికాలనీలో నూతనంగా ఆలయం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో జరిగిన అభివృద్దిని, అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్నామని, రానున్న ఎన్నికలల్లో ప్రజలు సంక్షేమాభివృద్ది కొనసాగించే జగనన్నకు మరో అవకాశం కల్పించాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా చేజర్ల జాబియా మసీదులో ముస్లీం సోదరులతో కలసి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మేకపాటిచే ముస్లీం మత పెద్దలు, మైనారిటి నాయకులు దువా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ఎమ్మెల్యే మేకపాటి ముస్లీంలతో కలసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా కఠోర ఉపవాసదీక్షలు ఉన్న ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందని, మిగిలిన ఉపవాసదీక్షలను కూడా ముస్లీం సోదరులు ఇదే విధంగా ప్రశాంతంగా పూర్తి చేసేలాచూడాలని ఆదేవుడినికోరుకుంటున్నట్లుతెలిపారు.

గుడ్ మార్నింగ్ స్కంధపురి

-ఎమ్మెల్యే అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: గుడ్ మార్నింగ్ స్కంధపురి అంటూ కందు కూరు మున్సిపాలిటీ పరిధి .లోని వివిధ ప్రాంతాల్లో వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రజలను పలకరించారు ఉదయం వ్యాహ్యాళికి వచ్చిన బుర్రా మధుసూదన్ రైతు బజార్ వద్ద వున్న సామాన్య జనంతో మమేకం అవుతూ వారి సాధక భాధలను తెలుసు కుంటూ సాగారు , సంక్షేమ పథకాలు అందాయ లేదా అని ఆరాతీస్తు ముందుకు సాగారు. హోదా మరచి ఏమాత్రం దర్పం చూపించకుండా కూరగాయలు అమ్ముకునే రైతుల వద్దకు వెళ్ళి గిట్టుబాటు ధర వస్తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్ గేటు వద్ద తమలపాకులు అమ్ముకునే పెద్దామను పలకరించగా పెన్షన్ వస్తుందా అంటే మా ఇంటాయనకు వస్తుంది నిన్ను చూద్దాం అని ఎదురు చూస్తున్న అని అప్యాయంగా పలకరించి ఆకుల కట్ట ఎంత అంటే నీ కైతే పూరకే ఇస్తానయ్య నా పెద్ద కొడుకు జగనన్న పంపిన నీకే ఓటు వేస్తామని ఆనందంగా తెలిపింది.వివిధ వర్గాల ప్రజలు నమస్తే మధన్న, గుడ్ మార్నింగ్ మధు సార్ అంటూ ఉత్సాహంగా పలకరించి కరచాలనం ఇచ్చి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే కందుకూరు ప్రజలతో ఈ విధంగా మమేకమైనది లేదు అని మన కష్టం తెలిసిన వాడు మన కష్ట సుఖాలను తెలుసు కొనుటకు ప్రజలతో మమేకమవుతున్న తీరు పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది అని విశ్లేషకులు భావిస్తున్నారు. గయాజ్ భాయ్ గరం ఛాయ్ రుచి చూస్తూ టీ చాలా బాగుంది అని ప్రశంసించారు. మధన్న తో మాట్లాడుతూ గయాజ్ తండ్రి అంజాద్ మంచి కళాకారులు, కళా రంగాన్ని ప్రోత్సహించారు అని తెలిపారు.

నేడు బీకే అగ్రహారంలో వైసీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-జలదంకి: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త, అసెంబ్లీ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు జలదంకి మండలంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి తెలిపారు. బీ కే అగ్రహారం గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు అంతా మంచి జరగాలని కోరుకుంటూ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశామని, మండలంలోని ముస్లిం సోదరులంతా ఈ కార్యక్రమానికి విచ్చేసి ఆతిథ్యాన్ని స్వీకరిం చాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరవుతారన్నారు.

టిడిపిలో చేరిన జలదంకి ఎంపీపీ

విశాలాంధ్ర-జలదంకి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో జలదంకి మండల ప్రజా పరిషత్ అద్యక్షులు జీ.వెంకటరమణయ్య, వైసీపీ మండల మాజీ కన్వీనర్ దగుమాటి మాల్యాద్రి రెడ్డి,మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిదులు నాయకులు టీడీపీ పార్టీ లో చేరారు.కావలి అసెంబ్లీ నియోజక వర్గ టీడీపీ,బిజెపి, జనసేన పార్టీల అభ్యర్థి కావ్యా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ,బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ సారథ్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం వింజమూరు లో జలదంకి మండల వైసీపీ నాయకులకు టీడీపీ కండువాలు కప్పి పార్టీ లోనికి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీపీ జీ.వెంకటరమణయ్య మాట్లాడుతూ తమ నేత కావ్యా కృష్ణారెడ్డి అడుగు జాడల్లో నడుస్తామని, ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే గా కాకర్ల సురేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడు కి కానుకగా ఇస్తామన్నారు.కావలి లో కావ్యా కృష్ణారెడ్డి గెలుపు తథ్యమన్నారు.పార్టీ లో చేరిన వారిలో వేముల పాడు ఎంపీటీసీ గొర్రెపాటి ఎలమందా రెడ్డి, అన్నవరం బిట్ 2 ఎంపీటీసీ కొర్సపాటి మాధవరెడ్డి, బీ కే అగ్రహారం ఎంపీటీసీ భర్త చిట్టాబతిన మస్తాన్ రెడ్డి,బ్రాహ్మనక్రాక బిట్ 1 ఎంపీటీసీ భర్త దేవరపల్లి మాల్యాద్రి,అన్నవరం మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ తలపల గోపి, జలదంకి పంచాయతీ వైస్ సర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి(చిన్నా), జలదంకి మండలం కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్, జలదంకి పిఏసిఎస్ డైరెక్టర్, గట్టుపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, తమ్మలపాలెం మాజీ సర్పంచ్ నక్కా మాధవరావు, వేములపాడు మాజీ సర్పంచ్ పెంచలయ్య, జలదంకి మండలం మాజీ ఎంపీపీ కుట్టుబోయిన పెద్ద మాలకొండయ్య, వేములపాడు మాజీ ఎంపీటీసీ రవి, జలవంకి మాజీ ఎంపీటీసీ మారుబోయిన మాల్యాద్రి, చిన్నక్రాక రిజర్వాయర్ డైరెక్టర్ జిర్రా వెంకారెడ్డి, జలదంకి ఆలయ కమిటీ చింతం శ్రీనివాసరెడ్డి, గట్టుపల్లి పంచాయతీ ఆరవ వార్డు మెంబర్ సురేష్, జలదంకి పంచాయతీ నాలుగో వార్డ్ మెంబర్ గోసు ప్రసాద్, అన్నవరం సీనియర్ వైసీపీ లీడర్ కాసు కొండప నాయుడు, జలదంకి సాగునీటి సంఘం అధ్యక్షులు గోసు మాల్యాద్రి,పలువురు ఉన్నారు.

సర్వేపల్లిలో 7000 ఎకరాలు భూ కబ్జా: సోమిరెడ్డి

విశాలాంధ్ర- మనుబోలు : మనుబోలు మండలం పిడూరు గ్రామంలో సోమిరెడ్డి కుటుంబం ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, వెంకు రెడ్డి ఆధ్వర్యంలో సోమిరెడ్డి కు బాణాసంచా మేళ తాళాలు శాలువాతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో 7వేల ఎకరాల భూ కుంభకోణం కాకాని హయాంలో జరిగిందని విమర్శించారు. రెవిన్యూ అధికారులు పట్టాలు ఇళ్లల్లో చేయడం పెట్టుకొని లబ్దిదారులకు బ్లాక్మెయిల్ చేయడం సరికాదన్నారు. గ్రామసభలు పెట్టి కులపత్రాలు పంపిణీ చేశామన్నారు. కాకాని అరాచకాలను అరికట్టే సమయం వచ్చిందని ఓటర్లకు పిలుపునిచ్చారు. గ్రామంలో ఓటర్ల నుండి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా శృతి రెడ్డి చిన్నారులు ఓటర్లను అభ్యర్థి పెంచడం అందరినీ ఆకట్టు ఉంది. ఈ ప్రచారంలో సోమిరెడ్డి కుటుంబం రాజగోపాల్ రెడ్డి, శృతి రెడ్డి ,మనవరాలు పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, మస్తాన్ నాయుడు, మేడికొండ రామానాయుడు ,కాకర్ల నారాయణ ,మధు నాయుడు, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,లాయర్ కిష్టయ్య ,స్వామి, వెంకటరమణయ్య, చల్లగిరి ప్రసాద్, చిట్టిబాబు, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తారు విందుకు ఏర్పాట్లు

ముఖ్య మైనారిటీ నేతలతో అజీజ్ సమావేశం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: నెల్లూరు నగరంలో నెల్లూరు పార్ల మెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నెల్లూరు నగర నియోజకవర్గ ముఖ్య మైనార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగర నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయాలని నేతలకు సూచించారు. ఈ మేరకు ఇఫ్తార్ విందులు నిర్వహించాల్సిన ప్రదేశాలు, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై నేతలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జాఫర్ షరీఫ్, మైనుద్దిన్, జహీర్, ఇక్బాల్, హుస్సేన్, శంశీర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ల వెనుక భాగంలో

రేడియం స్టికర్ లను అంటించుకోండి

విశాలాంధ్ర- గుడ్లూరు: మండలంలో చాలా వరకు ట్రాక్టర్ ట్రక్ ల వెనుక భాగం లో రేడియం స్టికర్స్ లేని కారణంగా నేషనల్ హైవే మీద పోయే సమయంలో మరియు ఇతర రోడ్డు ల మీద పోవు సమయంలో వెనుక నుండి వచ్చే వాహనాలకు ముందు పోతున్న ట్రాక్టర్ ట్రక్కులు కనిపించకుండా ఉండటం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో చాలా కొంత మంది వారి ఆత్మీయులను కోల్పోవడం జరుగుతున్నది, మరికొంతమందికి శాశ్వత అంగవైకల్యంతో బాధపడుతున్నారు, కావున ఇటువంటి ప్రమాదాలు నివారణ కొరకై గుడ్లూరు మండలంలో ఉన్నటువంటి ప్రతి ట్రాక్టర్ యజమానులు తప్పకుండా వారి వారి ట్రాక్టర్ ల వెనుక భాగంలో రేడియం స్టికర్ లను అంటించుకోవల్సినదిగా హెచ్చరించడం జరుగుతున్నది..ఇక మీదట ఎవరైనా సరే రేడియం స్టికర్ లు లేకుండా ట్రాక్టర్ ట్రక్ లను నడిపినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరియు వారి యొక్క ట్రాక్టర్ లను సీజ్ చేస్తామని ఎస్సై లక్ష్మణరావు తెలిపారు.

బుర్రతోనే మా పయనం

అనుమోలు లక్ష్మీ నరసింహ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: శనివారం కందుకూరు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన వలేటివారిపాలెం మండలం లోని పోలినేనిపాలెం గ్రామం ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర, కందుకూరు వ్యవసాయ సలహా మండల సభ్యులు అనుమోలు లక్ష్మీనరసింహం సుబ్బారావు, సత్తా బాబురావు, గుత్తా గోపి ఈరపని అంజయ్య కట్టా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: స్థానిక కందుకూరు మొదటి సచివాలయం రెండో వార్డ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్ ఆర్సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆయన సతీమణి బుర్ర లక్ష్మి ఇంటింటికి తిరుగుతూ ప్రజా మద్దతును కోరుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని పార్లమెంటుకు విజయసాయిరెడ్డిని కందుకూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మధుసూదన యాదవ్ ఇరువురికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ జెసిఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ వైయస్సార్సీపి నేతలు గణేశం గంగిరెడ్డి చీమల వెంకటరాజా, షేక్ అన్వర్, షేక్ మస్తాన్వలి, లక్ష్మీ నారాయణ, ఆదాం బియా నగళ్ళ నారయ్య అమ్మనబోయిన మాధవరావు దగ్గు మాటి కోటయ్య షేక్ హమీద్ పి వెంకటేష్ షేక్ బికారి చీమకుర్తి కృష్ణారెడ్డి తలపనేని గోపి తన్నీరు రమేషు, యడ్ల మాధవరెడ్డి,నాగూరు, కామాక్షి, తలారి ప్రసన్నకుమారి, యజాద్దానీ, జాజుల కోటేశ్వరరావు, దాసరి బాలాజీ, రాగునూతల రాజు,చుండి ఈశ్వరరావు, కందుకూరు శ్రీనివాస దీక్షితులు, సయ్యద్ జిలాని, పంది నరసింహం అక్బర్ బాషా సయ్యద్ సుభాని పాల్గొన్నారు.

ఉదయగిరిని పర్యాట కేంద్రంగా మారుస్తాం: కాకర్ల సురేష్

02

విశాలాంధ్ర-ఉదయగిరి: ఉదయగిరిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఘనవిజయం సాధిస్తుందని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి శాసనసభ ఉమ్మడి అభ్యర్థిగా నేను ఘనవిజం సాధిస్తున్నామని ప్రజాగళం సభ ద్వారా నిరూపితమైందని అన్నారు. సభకు నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల తెలుగు తమ్ముళ్లు జనసైనికులు బిజెపి నాయకులు మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున వింజమూరు సభకు తరలి వచ్చినందుకు కాకర్ల ధన్యవాదాలు తెలిపారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసే 25 సంవత్సరాల ప్రణాళిక తన వద్ద ఉందని ఈ సందర్భంగా తెలిపారు ముఖ్యంగా సాగు తాగు నీటితోపాటు వింజమూరు పట్టణానికి సమ్మర్ స్టోరీ ట్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు మరో 10 రోజుల్లో వింజమూరు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రజల విశ్వాసం కోల్పోయారని విమర్శించారు

ఎంపీటీసీలు టిడిపిలో చేరిక

ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వింజమూరుకు విచ్చేసిన సందర్భంగా మండలానికి చెందిన ఐదుగురు వైసిపి ఎంపీటీసీలు కాకల సురేష్ ఆధ్వర్యంలో చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా వారిని చంద్రబాబు కండవాలతో పార్టీలోకి ఆహ్వానించారు.

టిడిపిలో భారీ చేరికలు

విశాలాంధ్ర- గుడ్లూరు: మండలం మోచర్ల పంచాయతి లోని తెట్టు గ్రామానికి చెందిన బిసి కుటుంబాల వారు భారీగా గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దసాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీకి రాజీనామా చేసి, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారురాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావు విజయానికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని వారందరూ తెలిపారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ నాయకులు యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కుందుర్తి రాంబాబు, తాళ్లపాలెం బాలకృష్ణ, దారా వెంకట్రావు, చిత్తూరి మల్లికార్జున మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

మద్యం షాపులు తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలోని మూడు మద్యం షాపులను ఒంగోలు విజిలెన్స్ సిఐ ఎం వెంకటరెడ్డి అధికా రులు కలిసి శనివారం మద్యం షాపులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృశ్య షాపుల్లోని నిల్వలు,రికార్డులు, నగదు బ్యాలెన్స్‌లను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచన సలహాలు ఇచ్చారు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించ రాదని సూచించారు.అదనంగా మద్యం సరఫరా చేయరాదన్నారు ప్రతి వ్యక్తికి మూడు క్వార్టర్లు బాటిళ్లకు మించి మద్యం విక్రయించ రాదని ప్రభుత్వం సూచించిన సమయం పాటించి విక్రయాలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ స్పాట్ బృందం సిఐ ఎం వెంకటరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా వైసీపీ నేత రాము జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు నగర వైసిపి నాయకుడు, ఆర్ఆర్ క్యాటరింగ్ అధినేత తాళ్లూరు రాము జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి జరిగాయి. ఆయన అభిమానులు భారీ కేక్ కట్ చేశారు. వైసిపి నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్, , ఆర్కాట్ కుమార్, వినోద్ పాదిలి మోహన్, షరీఫ్ తాళ్ళూరు భాస్కర్ తదితరులు రాముని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఖాదర్ వలీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి ఖాదర్ వలీ శనివారం పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దేవీ కృపతో హాస్పిటల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అలాగే రోజువారి ఓపి ఎంత నమోదు అవుతుందో రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో జరుగుతున్న టీ.బి పరీక్షలు, గర్భవతుల నమోదు కార్యక్రమం, వ్యాధి నిరోధక టీకాల నిర్వహణ, అలాగే క్షయ, కుష్టు వ్యాధిగ్రస్తులకు సిబ్బంది అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షల వివరాలను, మందుల కంపెనీ వాటి వివరాలను కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టి.బి సూపర్వైజర్ శ్రావణ్ కుమార్. హెచ్ .ఈ. ఓ.శాస్త్రి ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణంరాజు, ఫార్మసిస్ట్ మేరీ మమత ,ల్యాబ్ టెక్నీషియన్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారంలో లక్ష్మీ సాయిప్రియ

విశాలాంధ్ర -రాపూరు : తెలుగు దేశం పార్టీ వేంకటగిరి నియోజకవర్గ శాసన సభ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ నియోజక వర్గంలోని రాపూరు మండలం పంగిలి గ్రామంలో శనివా రం రాపూరు మండల టిడిపి అధ్య క్షులు దందొలు వేంకటేశ్వర్లరెడ్డి అధ్వా ర్యంలో ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం దేశం పార్టీ తిరుపతి పార్ల మెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపుడి రాఘవరెడ్డి, రాపూరు పట్టణ టిడిపి అధ్యక్షులు ఏడోడు కోటీ నాయుడు, రాపూరు టిడిపి మండల ఉపాధ్యక్షు లు ఖాజా మోహిద్దీన్,గజరా వేణు గోపాల్, నాయకులు కార్యకర్తలతో కలిసి లక్ష్మీ సాయి ప్రియ ఇంటింటికి తిరు గుతూ స్థానిక సమస్యలను తెలుసు కొంటూ రాబోవు ఎన్నికల్లో నాకు అండగా ఉండండి నేను మీ ప్రతి నిధిగా మీరు పడుతున్నఇబ్బం దులను కాబోయే ముఖ్యమంత్రి నారాచం ద్రబాబు నాయుడు దృష్టి కి తీసికెళ్ళి మీ సమస్యలనుపరిష్క రిస్తానని తెలియజెప్పారు. తెలుగు దేశం పార్టీ అధికారం లో వచ్చిన వేంటనే చంద్ర బాబు నాయుడు అమలు చెసె సం క్షేమ పథకాల తో అభివృద్ధి గురించి వివరించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి కురుగొండ్ల రామ కృష్ణ కూమర్తైన తనను గెలిపించాలని కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : గుడ్ ఫ్రైడే ఈస్టర్ యొక్క విశిష్టతను తెలియజేస్తూ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నగరంలోని స్థానిక ఏబీఎమ్ కాంపౌండ్ నుండి గాంధీ బొమ్మ ఆర్టీసీ కెవిఆర్ మీదుగా బట్వాడిపాలెంలోని బాప్టిస్ట్ చర్చి వరకు ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా రన్ ఫర్ జీసస్ కన్వీనర్, నెల్లూరు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హెబ్రోన్ బిలీవర్స్ అసెంబ్లీ చర్చ్ డైరెక్టర్ రెవరెండ్ బి డేవిడ్ దయాసాగర్ జండా ఊపి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు మానవాళికి గొప్ప రక్షణ అందించుటకు నరావతారిగా భూమి మీదకి రావడం జరిగిందని, ఆయన ఎన్నో శ్రమలు అనుభవించి సిలువ మరణము,పునరుద్దానము ద్వారా అందరికి పాపముల నుండి విడుదల కలిగించి శాంతి , సమాధానము, రక్షణ, నిత్యజీవపు నిరీక్షణ యేసు క్రీస్తు ప్రభువు ద్వారా మానవాళికి అనుగ్రహింబడిందని వివరించారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూరందూరు సురేంద్రబాబు, ఏం బర్నబాస్, రెవరెండ్ రాజశేఖర్ దాసరి, రెవరెండ్ ప్రేమ్ కుమార్, రెవరెండ్ రూఫస్ కమలాకర్, రెవరెండ్ హరిపాల్, రెవరెండ్ జోసెఫ్ బాబు, పాస్టర్స్ గద్దం హనోక్, ఆనందపాల్, దాసు, సందీప్ ప్రిన్స్, రాఘవ మోసెస్, బ్రదర్ స్వరూప్, బ్రదర్ జానీజో, అంతోనీ తదితరులు పాల్గొన్నారు.

శర్మ పదవి విరమణ సభ

విశాలాంధ్ర - ఉలవపాడు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాకిచర్ల పెదపట్టపు పాలెం లో తెలుగు ఉపాధ్యాయుడుగా పని చేస్తూ మార్చ్ 31 న పదవీవిరమణ చేస్తున్నా నాదెండ్ల వెంకట సీతారామ శర్మ, ప్రధానోపాధ్యాయులు సలీం భాష అధ్యక్షులు గా, పాఠశాల తరుపున సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా కందుకూరు డిప్యూటీ డీఈఓ కె. శ్రీనివాసరావు పాల్గొని శర్మ సర్వీస్ లో విద్యార్థుల కు చేసిన సేవలు గురుంచి కొనియాడారు. ఉలవపాడు మండల విద్యా శాఖ అధికారి ప్రసాదరావు దేశభవిష్యత్తు తరగతి గదులలో నిర్ణయించ బడుతుంది ప్రతీ పిల్లవాడిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయ వృత్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తరుపున ఉపాధ్యాయ, విద్యార్థులు సన్మానించారు. స్థానిక సర్పంచి ఆవుల జయరాం, గ్రామస్థులు పాల్గొన్నారు

సామాజిక ఆరోగ్యంలో మెరుగైన సేవలు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జ్ డాక్టర్ ఐశ్వర్య పర్య వేక్షణలో వైద్యశాలలో అన్ని రకముల వ్యాధులకు ఆపరేషన్లకు సంబంధించిన పరికరాలు సమకూర్చి రోగులకు మేలైన వైద్యం చేయుటలో ముందంజలో ఉన్న ఉలవపాడు ప్రభుత్వ వైద్యశాల మండలంలోని ప్రతి గ్రామంలోని రోగులు వైద్యశాలకు అధిక సంఖ్యలో రావటం వారికి కావలసిన మందులను ఇస్తూ కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా వైద్యం అందిస్తున్న మన ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న సేవలను అందిపుచ్చుకోవాలని వారు తెలియజేశారు. డాక్టర్లు చెప్పే సలహాలు సూచనలు పాటించి క్రమం తప్పకుండా మందులు వాడటం వలన ముఖ్యంగా గర్భిణీలు డాక్టర్ల సలహా సూచనలు పాటించడం వలన ఆపరేషన్లు చేయవలసిన కేసులు కూడా ఫ్రీ డెలివర్లు అయ్యే ఛాన్స్ ఉందని దానికి మా వంతు సాయి శక్తుల ప్రయత్నించి తల్లి బిడ్డలను క్షేమంగా వారికి గమ్యం చేర్చుటలో మేము ముందుంటామని వారు తెలియజేశారు. డాక్టర్లు చెప్పే సలహాలు ఏమనగా ప్రెగ్నెన్సీ కన్ఫామ్ అయిన దగ్గర నుంచిఎటువంటి అపోహలు నమ్మకుండా వైద్యశాల సలహా సూచనలు తీసుకొని బిడ్డకు ఆరోగ్యకరమైన ఆరోగ్యంగా ఉండడానికి డాక్టర్లు సలహా సూచనలు పాటించాలని వారు తెలియజేశారు.

టిడిపిలో చేరికలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: కృష్ణపట్నం పడమటి వీధికి చెందిన వైసిపి కుటుంబాలు శనివారం నెల్లూరులోని సోమిరెడ్డి నివాసంలో టిడిపి లో చేరారని కృష్ణపట్నం టిడిపి నాయకులు తెలిపారు. కృష్ణపట్నం గ్రామంలో ద్వితీయ శ్రేణి వైసిపి నాయకులు ఇటీవల సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పు కొన్న సంగతి తెలిసిందే. పడమటి వీధికి చెందిన గుండాల వెంకటేశ్వర్లు, గుండాల నాగేశ్వర రెడ్డి, బొట్టు నారాయణ, పుచ్చలపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి మొత్తం 25 కుటుంబాలు సోమిరెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరినట్లు ఏ కొల్లు కోదండ రామయ్య, సిద్దేశ్వర, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ పెద్దపాలెం సుబ్బయ్య, ఆలయ కమిటీ సభ్యుడు పసుపులేటి గోవిందయ్య, మామిడాల శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

జలాశయాలలోని జలాలను
తాగునీటి అవసరాలకు వాడాలి:మిడతల

విశాలాంధ్ర -రాపూరు : సోమశిల,రాపూరు మండలంలోని కండలేరు (తెలుగుగంగ) జలాశయాల్లో నీటి మట్టం 10 టిఎంసి కంటే తక్కు వ గా వున్నందున తాగునీటి అవసారా లకె వినియేగించుకోనెందుకు నిలువ వుంచుకోవాలని జిల్లా కలెక్టర్‌కు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ప్రముఖ్ నమామి గంగే (జల సంరక్షణ) మిడతల రమేష్ జిల్లాకలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా అయన తెలియజెస్తూ సోమశిల జలాశయంలో 10 టిఎంసి ల కంటే తక్కువగాను. కండలేరు (తెలుగుగంగ)జలాశయంలో 8టి ఎంసిలు నీటి నిల్వలు వున్నాయి. వేసవి తీవ్రత మూలంగా మే-జూన్ నెలల్లో త్రాగునీటి సమస్యలు తలెత్త నున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గం లోని చెరువులకు సమృద్ధిగా అధికా రులు నీరందించారు. కావలి కందు కూరు ఉదయగిరి, ఆత్మకూరు, వెంక టగిరి నియోజకవర్గలలో త్రాగునీటి సమస్యను అధిగమించేందుకుముం దస్తుగా నీటి నిల్వలను కాపాడుకోవాలన్నారు. పశుసంపద తాగునీటి సమస్యను ఎదుర్కోవల సివున్నది. ప్రజల జీవన అవసరాలకు సరిపడా నీరందించేందుకు పాలకుల ప్రమేయం లేకుండా అధికారులే నిర్ణయం తీసుకోవాలని జిల్లాకలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని మిడతల రమే ష్ తెలియజెసారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి పల్లకిసేవ

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలం లోని పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 అభిషేకం,గం.10.30. కి కళ్యా ణోత్సవం, మరియు సాయంత్రం గం. 5.30.లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకు లు,వేదపండితుల మంత్రోచ్చరణల తో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రధీపాలంక రణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటు వంటి లోటుపాట్లు లేకుండా క్యూలై న్ల ఏర్పాట్లు,మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వ హణాధికారి కె వి సాగర్ బాబు ప్ర త్యక్ష పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.

మానుగుంట సహకారం లేకుండా
గెలుపు దుర్లభం: ఎంపీ విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూరి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సహకారం లేకుండా ఎంపీగా తాను, ఎమ్మెల్యేగా బుర్ర మధుసూదన్ యాదవ్ గెలుపు అత్యంత దుర్లభమని విజయ సాయి రెడ్డి అన్నారు. శనివారం మధ్యాహ్నం కందుకూరు పట్టణంలోని వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో వైకాపా కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిధర్ రెడ్డి మచ్చలేని నాయకుడని, 50 సంవత్సరాల వారి రాజకీయ ప్రస్థానంలో అద్భుతమైన పాలనా దక్షుడని విజయసాయిరెడ్డి అభివర్ణించారు. ఎమ్మెల్సీగా మహీధర్ రెడ్డి ఉండాలనేది జగన్మోహన్ రెడ్డికోరికని, 2026 లో నియోజకవర్గాల డీ లిమిటేషన్స్ అనంతరం. ఎంఎంఆర్ ఎంఎల్‌సీ అవుతారని విజయసాయిరెడ్డి వివరించారు. కార్యకర్తలకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బీద మస్తాన్రావు మాట్లాడుతూ ఎంపీ విజయసాయిరెడ్డి గెలుపు నెల్లూరు జిల్లాకు మలుపున్నారు. కార్యకర్తలను ఉద్దేశించి ఎం ఎం ఆర్ మాట్లాడుతూ, కార్యకర్తలు సహకారం వైకాపా అభ్యర్థులకు అందించాలన్నారు.

చంద్రబాబు నాయుడుకి వీడ్కోలు పలికిన ఇంటూరి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజక వర్గం వింజమూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి నెల్లూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర కందుకూరు అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కావలి ఉదయగిరి అభ్యర్థులు కావ్య కృష్ణారెడ్డి కాకర్ల సురేష్ తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు.

నెల్లూరులో ఐటీ సెజ్ ఏర్పాటు చేస్తాం: విజయసాయి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో నెల్లూరులో ఐటీ సెజ్ ఏర్పాటుకుకృషి చేస్తామని, మౌలిక వసతులు కల్పించడం ద్వారా రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ రంగం అభివృద్ధి సాధ్యపడుతుందని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం నగరంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతనేనిచంద్రశేఖర్ రెడ్డి,ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటివిక్రంరెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తోకలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూనెల్లూరులో సహజ వనరులైన నది, సముద్రం, కొండ ప్రాంతం ఉన్నాయని, వీటిని టూరిజం కింద అభివృద్ధి చేయడం ద్వారా అలాగే హెూటల్లు అభివృద్ధి, మితగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాల్లోఐటీ సంస్థల ఏర్పాటును ఆకర్షించవచ్చని అన్నారు. జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచిచేసే వైఎస్సార్సీపీని మరోమారు అధికారంలోకి తెచ్చేందుకు ఐటీ విభాగం సభ్యులు తమ వంతు సహకారం అందించాలని14 సంవత్సరాల పాలనతో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలేనని అన్నారు. చంద్రబాబు అన్ని పార్టీలతోనూచేతులు కలుపుతాడని, అయనకు సిద్ధాంతాలు ఉండవని అన్నారు. పథకాల ద్వారా రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని ఆరోపించి ఇప్పుడుఅవే పథకాలు కొనసాగిస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడం విడ్డూరంగా, ఆయన దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోందని అన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, విద్య, వైద్యంపై ఖర్చు చేయడం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల తలసరిఆదాయంపెంచారని, ఉచిత పథకాలు కావని ప్రజలకు తెలియజేయాలని కోరారు. రానున్న10 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నంబర్ 1 స్థానానికిచేరుకుంటుందనిఅన్నారు. జిల్లాలో నెల్లూరు పార్లమెంట్ స్థానంతో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ఐటీ విభాగం అధ్యక్షుడు పోచంరెడ్డి సునీల్ మాట్లాడుతూ నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని పార్టీ ప్రకటించడంతోనే నెల్లూరు అభివృద్ధికి పునాదులు పడిపోయాయని అన్నారు. ఐటీ విభాగం సభ్యులు ప్రతిపక్షాలుచెబుతున్న అబద్ధాల పైన యుద్ధం చేయాలని కోరారు. మండల వారీగా గ్రూపులుగా ఏర్పడి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు ఈ మేరకు ఐటీస భ్యులందరూ జగన్ఐటీ ఆర్మీ.కాంలోచేరాలని సూచించారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఐటీ విభాగం అధ్యక్షుడు వెంకటేశ్వరులు, పలు ప్రాంతాలకు చెందిన ఐటీవిభాగం సభ్యులు పాల్గొన్నారు.

సిపిఎం ఇంటింటి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 54వ డివిజన్ జనార్ధన్రెడ్డి కాలనీలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం.రమేష్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలను కలుస్తూ రానున్న ఎన్నికల్లో సిపిఎం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశంలోమతవిద్వేషాలని రెచ్చగొడుతూ,రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపితో ప్రత్యక్షంగా తెలుగుదేశం జనసేనలు, పరోక్షంగా వైసిపి అంట కాగుతున్నాయని అన్నారు. బిజెపి అధికారం లోకి వచ్చిన తర్వాత మైనార్టీలలో అభద్రతాభావం నెలకొందని జనార్ధన్ రెడ్డి కాలనీలో పర్యటించే సందర్భంలో ప్రతి ఒక్కరు వారి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. బిజెపి విద్వేష రాజకీయాలకుస్వస్తి పలకాలంటే రానున్న ఎన్నికల్లో వామపక్ష, కాంగ్రెస్ కూటమిని గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నగర నాయకులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఎం పార్టీ అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు. మంచినీరు పారిశు ధ్యం డ్రైనేజీ దోమల సమస్యల కోసం పనిచేయడం జరిగిందని అన్నారు. జనార్ధన్ రెడ్డి కాలనీ పెన్నా నదిలో ఉన్నప్పటికీ మంచినీటి సమస్య తీవ్రంగా ఉండడం పాలకుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అని అన్నారు. ప్రజల మధ్య తిరుగుతూ పనిచేసే సిపిఎం పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నరసింహ, కత్తి పద్మ, షేక్ జాఫర్, నక్క వెంకటేశ్వర్లు, మల్లీశ్వరి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మసీదులో ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని, ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులతో కలిసి...కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు పట్టణంలోని మక్కా మసీదులో ఈ సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని 6, 7 వార్డులకు చెందిన ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొనగా, ఉపవాసం పాటిస్తున్న ముస్లిం సోదరులందరికీ స్థానికులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్ ఫిరోజ్, మియా, రూబీ, గౌస్, సలాం, మున్నా, జమీల్, ఖలీల్, నజీర్, షాకీర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

నారాయణ గెలుపుకోసం పనిచేస్తాం:జనసేన

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: సిటీ ఉమ్మడి అభ్యర్థి నారాయణ గెలుపుకు పనిచేస్తాం అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఇతర జనసేన నాయకులు,వీర మహిళల తో నారాయణనిగోమతి క్యాంప్ ఆఫీస్ లో శనివారం కలిశారు. గత ఐదు సంవత్సరాలుగా జనసేన పార్టీ నగరంలో వివిధ డివిజన్ల నాయకులను,జనసైనికులు వీర మహిళ నాయకులునారాయణకి పరిచయంచేసి గెలుపు ఖరారైన నెల్లూరు సిటీ సీటు లక్ష మెజారిటీ గెలుపు సాధించేందుకు సార్వత్రిక ఎన్నికల్లో పనిచేస్తామని నెల్లూరు అభివృద్ధికి నారాయణ అమలు చేయబోతున్న ప్రణాళికను ప్రజలందరికీ చేరువచేసి, వైయస్సార్సీపిని అడ్రస్ లేకుండా తరిమేసేందుకు, నెల్లూరు సిటీనుండి అత్యధిక మెజార్టీ తో నారాయణని గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ గజరాజు శాంతి ,హైమావతి, ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, షాజహాన్, బన్నీ, వర, శీను, మౌనిష్, కేశవ,ా ఇవిఆర్, బాలు, వినోద్, శ్రీకాంత్, షాజహాన్, వర్షన్, రాజా, శరవణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ నాయకులను కలసిన నేతి మహేశ్వర రావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: సిపిఐ సీనియర్ నాయకులు మరియు రైతు నాయకులు రావుల వెంకయ్య, కందుకూరు సిపిఐ నాయకులు పోకూరి మాలకొండయ్య మరియు ఇతర కమ్యూనిస్టు నాయకులను కలవడం జరిగింది. ఇండియా కూటమి తరపున కందు కూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రణాళిక మీద చర్చించడం జరిగింది. కాంగ్రెస్ సిపిఐ, సిపిఎంలతో పాటు అన్ని పౌర సమాజం తో కలిసిన ఇండియా కూటమి ఈ రెండు పార్టీలకు గట్టి పోటీ ఇవ్వబో తుంది అని బలంగా నమ్ముతున్నాము. మోడీ నిరంకుశ విధానాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక అరాచకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని పోబోతున్నామని గట్టిగా చెప్పదలుచుకున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోకూరి మాలకొండయ్య లక్ష్మీనారాయణ భూసి సురేష్ యర్రం శెట్టిఆనంద్ మోహన్ షేక్ హుస్సేన్ పాల్గొన్నారు